## నాటకాలు ★★★

—చిత్రగుప్తుడు.

**తులాభారం:** అబ్బ కమాల్!! అన్నారు. చూస్తే నటన, సంగీతం, మరే విషయంలోనూ అనుకున్నంత అధిక్యత నాకేమీ కనిపించలేదు.

లేంపోతే స్థానానికి వయసుచెల్లింది కాబట్టి యింతమాత్రమన్నా చేసేవారులేరనే మాటను నేనూ కాదనను.

పోతే నారదుడు రామకృష్ణశాస్త్రి సంగీతం అనవసర ఆకారస్థాయిచేదు లేకుండా కమ్మగావుంది.

—ఇక తక్కినవారి విషయం సామాన్యం.

**తెనుగు తల్లి:** 27 తేది—అంతా నవాపేట యువకులు. ఎవరెవరి పట్టువారు బాగా నటించారు. కాని రక్తిగట్ట దానికి సరైన కథకాదు. పాపం! దానికి వాళ్ళేమి చేస్తారు!

తార, పెంటు, ప్రశంసార్హంగా నటించారు. తక్కిన పెర్సనాల్టీ తక్కువైనా నటనా కౌశలములో తక్కువలేదు. భారతి "పాడవేరాల్నమా" అన్న గేయం చక్కగా పాడింది: లక్ష్మిపాటగూడ పరవాలేదు.

వీరు యీమాటు రక్తిగట్టె కథను ఏరుకొంటే బాగుంటుంది.

**దేశముక్తి:** 28 తేది ఇందుకూరుపేటలో ఫ్రెండ్సు యూనియన్‌వారి దేశముక్తి ప్రదర్శనం.

చంద్రస్వామిదాసణ్‌గారి విందు నాలుకకు రుచించినంత పసందుగా దేశముక్తి డ్రామా కంటికి రుచించలేదని కొందరి మతం. అయితే ప్రేక్షకులలో చాలామంది బాగున్నదన్నవారు గూడా ఉన్నారు. కొత్త హీరోలో చాలినంత రుచి కన్పించలేదంటారు. భారతి ప్రథమంలో బాగుంది. ఫ్రెండ్సువారికిది క్రొత్త గాబట్టి మరోమాటువేస్తే అరితేరుతారు.

**ప్రేమలీల:** రసాభాసంగా వుందని ప్రేక్షకాళిమాట.

**గయ్యాళి గంప:** జోగి సుబ్బారావు రాకీలో హెగొట్టున్న మూల్యం తిరుగా సంపాయించు కొన్నారు.

**దొంగాటకం:** మనవారిదే. "నళ పాకము చేసిననైన అందు యింపొదవిన ఉప్పు లేక రుచి బుట్టగ నేర్చునటయ్యా!"

**కుల్లూరు పాదుక:** మధురకవిత యని కొట్టలుగొట్టినధారవి ఈయూరి రచనే. దేశాటనలో అరితేరిన ముత్యాలవ రత్నములచే ప్రకాశమానమైనదీయూరు. హెచ్చుకాలవారు యీయూర యింద్ల శుభ్రతనుచూచి పాఠంనేర్చుకోవలసి యుంటుంది.

అల్లిపల్లెటూరి యువకులు సర్దాగా 28 తేది పాదుక ప్రదర్శించారు. ఇట్టివి విమర్శార్హాలు కావని యిదివరకే చెప్పాను గదా!

**రాబోవు నాటకాలు:** 8 తేది లలితకళా నిలయంవారి 'అనార్కలి' ఇది చూడదగి, ప్రోత్సహించదగి ఉంటుంది. అంతా మనవారే!

10 తేది విప్రనారాయణ—కస్తూరి, గోరోజనం, జవాదా—

## సినిమా ప్రపంచం ✻✻✻

**పంతులమ్మ** 6 తేది ఆంధ్రదేశంలో విడుదలం. ఇది నవీన పంథాలో సిద్ధహస్తులు రామబ్రహ్మంగారిచే తయారుచేయబడ్డ ఉత్తమ సామాజిక చిత్రం. ఉత్తరాయణ పుణ్యదినాల్లో ఆంధ్రులకు శుభసందేశాన్ని యివ్వగలదని ఆశిస్తున్నాం.

వాహినివారికి ఫిల్మ్ లైవచ్చువచ్చిందని. "స్వర్గసీమ" ఉపక్రమణ సన్నాహంలోవున్నారని వార్త.

రాజరాజేశ్వరికి, జగదీశ్ కు ఫిబ్రవరిలోనట రావటం.

వై. వి. రావుగారు పూర్వకర్మ విడుదల విగ్రహంలో నిమగ్నులై యున్నారు. వీరిది రాబోవు చిత్రం "తహశీల్దార్" బలిజేపల్లి, సూర్యకుమారి కమలా కొట్నీస్, మున్నగువారు నటవర్గం.

చెంచు లక్ష్మి జనవరి 7 తేది విడుదల గరుడధ్వజం నెల్లూరుకు ఫిబ్రవరి ప్రథమవారంలో—


# ఎందుకలా బెదిరిపోతాడా యువకుడు?

తండ్రి కోరచూపులకు తట్టుకోలేకనా?

ఆ పిల్లవాలుచూపులకు తాళలేకనా? ★



డిశంబరు 6 వతేదిన విడుదల

సారథి జి. రామబ్రహ్మం

# పంతులమ్మ

✻ బెజవాడ ✻ రాజమండ్రి ✻ కాకినాడ ✻ విశాఖపట్నం విజయనగరం ✻ విడుదల!

**Distributors:**

| For Andhra | For Mysore, Nizams & ceded Districts. |
|---|---|
| Poorna Pictures, Bezwada. | Chandra Films Ltd., Bangalore city. |


### అల్లూరు కేసు

అల్లూరు ఆపీసులో అగ్గిరి శిక్షలు రద్దుచేస్తూ, దండపూరు, సుబ్బారెడ్డి, పోలంరెడ్డి సుబ్బరామిరెడ్డి, ఉద్యూరు ఆదిశేషారెడ్డి, దేగా రామచంద్రారెడ్డి, గూడూరు పుల్లయ్య, వెల్లం సుబ్బయగార్ల అగ్గిరి శిక్షలు (4 సం. రొ.) రాయం చేశారు.

బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు భూరకేతంగా దండాపూరు చేయుచున్నట్లు వార్త.

### మద్యపాన నిషేధసభ

నెల్లూరి జాతీయ విద్యార్థి, యువజన సంఘాల యాజమాన్యమున మద్యపాన నిషేధసభ, నిన్న సాయంత్రం తిప్పరాజు సత్రంవద్ద, శ్రీ గండవరపు హనుమారెడ్డిగారి అధ్యక్షత జరిగింది. సభలో శ్రీ కె. సుబ్రహ్మణ్యం, సింహా రాధాకృష్ణయ్యగారలు మాట్లాడిన పిమ్మట, మద్యపాన పునరుద్ధరణకై నెల్లూరు ప్రాంతపు పెద్దలను అభినందిస్తూ తీర్మానాలు చేశారు. (మా. వి.)



శిశు యకృత్ దోషములకు మందు
బిడ్డల కడుపులలో నీళ్ళను ఏ స్థితిలో వున్నను నిశ్చయముగ 3 నెలలలోపల మామందులు కుదుర్చును
నెల్లూరు.

